క్లుప్తంగా

జిమ్ సెంటర్ ప్రారంభం



చాంపియన్స్ బాడీగ్రో జిమ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ, ఉప ముఖ్యమంత్రి

కడప స్పోర్ట్స్ : కడప నగరం ఎస్ఎఫ్ఎస్ వీధిలోని చాంపియన్స్ బాడీ గ్రో జిమ్ సెంటర్‌ను కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్.అవినాష్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఎస్.బి అంజద్‌బాషా సోమవారం పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకునేందుకు, బాడీ బిల్డింగ్ రాణించేందుకు జిమ్‌సెంటర్‌లు దోహదం చేస్తుందన్నారు. చాంపియన్స్ బాడీ గ్రో జిమ్‌సెంటర్ వ్యవస్థాపకుడు మాజీ మిస్టర్ ఆంధ్రా షంషీరుద్దీన్ జిల్లాలో బాడీ బిల్డింగ్ క్రీడను విస్తరించడంతో పాటు ప్రాచుర్యం కల్పించారన్నారు. అనంతరం జిమ్‌సెంటర్‌లోని పరికరాలను అతిథులు పరిశీలించి, అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బి నిత్యానందరెడ్డి, న్యూ బాడీబిల్డింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి న్యామతుల్లా, ఖాదర్‌బాషా, సంస్థ ఎండీ ఎస్.అన్సర్‌అలీ, ట్రైనర్లు తమీమ్ ఉద్దీన్, మొయిన్‌అలీ, కరీముల్లా, ఇంతియాజ్‌ఖాన్, జ్యోతి నాగార్జున పాల్గొన్నారు.

కేంద్ర బలగాల కవాతు

కడప అర్బన్ : కడప నగరంలోని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సోమవారం సాయంత్రం సీఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రకాష్‌నగర్, ఓం శాంతినగర్, పక్కీరుపల్లి, ఎన్జీఓ కాలనీ రహదారుల గుండా ఈ కవాతు కొనసాగింది. సీఐ మాట్లాడుతూ ప్రజలలో భరోసా కల్పించేందుకు, ఎలాంటి అల్లర్లు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడడానికి కవాతు నిర్వహించారన్నారు. చిన్నచౌక్ ఎస్ఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి వినోదంతో మానసిక వికాసం

కడప కల్చరల్ : చిన్నారుల మానసిక వికాసానికి వేసవి వినోదం దోహదపడుతుందని యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ సునీత తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కడప నగరంలోని కో ఆపరేటివ్ కాలనీలోగని హ్యాపీ కిడ్స్ స్కూల్‌లో బాలబాలికలకు సోమవారం వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. ప్రొఫెసర్ సునీత మాట్లాడుతూ ప్రజల్లో మూఢవిశ్వాసాలు తొలగించి విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపే కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం బాలబయన్న పిల్లలతో మ్యాజిక్ చేయించి మెలకువలు నేర్పించారు. జేవీవీ రాష్ట్ర, జిల్లా నాయకులు షామీర్ బాషా, దేవదత్తం, రాజశేఖర్ రాహుల్, సునీత, సరస్వతి, రంగనాయకులు, చంద్ర పాల్గొన్నారు.

కమలాపురం

అభివృద్ధి ఘనం

శిథిల భవనంలో వైద్యం చేయలేక సతమతం.. చిన్న పాటి గాయమైనా మూడు కిలోమీటర్ల నడక.. అరకొర వసతుల మధ్య తరగతులు.. సౌకర్యాలు లేని బస్టాండు.. సకాలంలో రాని బస్సులు,.. కల్తీ విత్తనాలు, మందులతో రైతన్నకు పంట నష్టం.. పైపులైన్లకు లీకేజీలు..అస్తవ్యస్త మురుగు కాల్వలు.. ఇదంతా కమలాపురం మండలంలో గత పరిస్థితి. ప్రస్తుతం అన్నీ మారాయి.. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని వసతులు సమకూర్చడంతో నిర్మాణాలు చకచకా జరిగి అభివృద్ధి బాటలో పయనిస్తోంది.



క్రాస్ రోడ్డు వద్ద నిర్మించిన ఆర్చీ, డివైడర్

కమలాపురం : కమలాపురం మండలం అభివృద్ధి పథంలో నడుస్తోంది. కమలాపురం పట్టణం. అభివృద్ధికి మారు పేరుగా నిలుస్తోంది. ఈ పంచాయితీని నగర పంచాయితీగా అప్‌గ్రేడ్ చేయడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరై అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. పట్టణంలో సగానికి పైగా వీధుల్లో సీసీ రోడ్లు నిర్మించారు. నాడు–నేడు ద్వారా పాఠశాలలు, వైద్యాలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. మండలంలో 16 సచివాలయాలు మంజూరవగా, 14 నిర్మాణాలు పూర్తయ్యాయి. కోర్టు కేసుల కారణంగా రెండు చోట్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. అలాగే 11 ఆర్‌బీకేలు, 15 విలేజ్ క్లినిక్‌లు పూర్తయ్యాయి. వాటిలో ప్రజలకు అన్ని విధాలుగా అన్ని రకాల సేవలందుతున్నాయి.

రూ.7 కోట్లతో రోడ్డు విస్తరణ

కమలాపురంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.7 కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ, డివైడర్, బ్యూటిఫికేషన్, ఆర్చి తదితర నిర్మాణ పనులు చేపట్టారు. క్రాస్ రోడ్డు నుంచి కమలాపురం పట్టణంలోనికి వచ్చే వారికి ఆర్చి స్వాగతం పలుకుతోంది. ఇవి చూడటానికి చాలా ఇంపుగా, సొంపుగా ఉన్నాయి.

అత్యాధునిక హంగులతో ఆసుపత్రి



కమలాపురంలో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి

కమలాపురం పట్టణ నడి బొడ్డున రూ.8 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో 30 పడకల ఆసుపత్రి నిర్మించారు. గతంలో ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరడంతో వైద్య సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కు మంటూ విధులు నిర్వహించే వారు. అలాగే రోగులకు సరైన వసతి ఉండేది కాదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ. 8 కోట్ల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి వైద్య సేవలను విస్తరించారు. త్వరలో మరిన్ని సేవలదించేందుకు చర్యలు చేపడుతున్నారు.

పాలిటెక్నిక్ కళాశాలకు సొంత భవనం



కమలాపురంలో ఎనిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం

కమలాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పదేళ్ల పాటు జడ్పీ బాయ్స్ హైస్కూల్‌కు సంబంధించిన తరగతి గదుల్లోనే కళాశాల నిర్వహణ జరిగింది. 360 మంది విద్యార్థులకు అరకొర సౌకర్యాల నడుమనే తరగతులు నిర్వహించారు. ప్రాక్టికల్స్ కోసం కడపకు వెళ్లేవారు. ఇది గమనించిన ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలకురూ.6 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో విశాలమైన తరగతి గదులతో భవనం నిర్మించారు. దీంతో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం చోటుచేసుకుంది.

రూ.1.08 కోట్లతో ఆర్టీసీ బస్టాండు నిర్మాణం



కమలాపురంలో నిర్మించిన ఆర్టీసి బస్టాండు

కమలాపురం పట్టణంలో రూ.1.08 కోట్లతో అత్యాధునికంగా ఆర్టీసీ బస్టాండు నిర్మించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తూ బస్టాండు నిర్మించారు. అనంతపురం, పులివెందుల నుంచి బద్వేల్, నెల్లూరు వరకు కమలాపురం మీదుగా బస్సులు నడిపేందుకు చర్యలు చేపట్టారు.

రూ.72 లక్షలతో వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్



కమలాపురంలో నిర్మించిన డా.వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్

కమలాపురం పట్టణంలో గతంలో కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు వాడి రైతులు ఇబ్బంది పడేవారు. కల్తీకి చెక్ పెట్టడం కోసం డా.వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను రూ.72 లక్షల వ్యయంతో నిర్మించారు. ఇన్‌చార్జ్‌గా ఏఓ, టెస్టింగ్ చేయడానికి ఇద్దరు సిబ్బందిని నియమించారు. వీరు సీడ్స్, ఫర్టిలైజర్స్ టెస్టింగ్ చేస్తారు. ఇందులో భాగంగా కమలాపురంలో ల్యాబ్ నిర్మించారు. రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంది.

మండల ప్రజలకు అందిన సంక్షేమ పథకాల వివరాలు

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	చేకూరిన లబ్ధి రూ. కోట్లలో
అమ్మ ఒడి	5404	24.30
జగనన్న విద్యా దీవెన	3871	13.10
జగనన్న వసతి దీవెన	2927	5.14
రైతు భరోసా	6395	31.40
క్రాప్ ఇన్సూరెన్స్	1348	4.0
సున్నా వడ్డీ పంటరుణాలు	3253	85.69
ఇన్‌పుట్ సబ్సిడీ	5454	10.31
వైఎస్సార్ పెన్షన్ కానుక	8224	78.67
వైఎస్సార్ చేయూత	2635	11.79
ఆసరా	7414	24.91
సున్నా వడ్డీ	9609	5.94
కాపు నేస్తం	217	98.10
ఈబీసీ నేస్తం	1089	3.08
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	2946	10.50
వైఎస్సార్ ఆరోగ్య భరోసా	1719	1.18
హౌసింగ్(డీబీటీ)	1370	15.36
వైఎస్సార్ భీమా	124	1.62
వాహన మిత్ర	351	0.92
నేతన్న నేస్తం	110	0.99
చేదోడు	304	0.63
కోవిడ్ అసిస్ట్	12724	1.27
జగనన్న తోడు(వడ్డీ)	966	0.5
నాన్ డీబీటీ ద్వారా		
హౌస్ సైట్స్	1691	40.78
విద్యా కానుక	3383	2.40
ట్యాబ్	363	0.48
జగనన్న తోడు(రుణాలు)	1265	2.36
గోరుముద్ద	3171	3.14

రూ.1.10 కోట్లతో యూపీహెచ్‌సీ నిర్మాణం



క్రాస్ రోడ్డు వద్ద నిర్మించిన అర్బన్ పీహెచ్‌సీ

కమలాపురంలో క్రాస్ రోడ్డు వద్ద రూ.1.10 కోట్లతో అర్బన్ పీహెచ్‌సీ నిర్మాణం చేపట్టారు. గతంలో క్రాస్ రోడ్డు, సమీప ప్రాంతాల్లో ఏదైన ప్రమాదాలు జరిగినా, రోగాల బారిన పడిన దాదాపు 3–5 కి.మీ. ప్రయాణించి సీహెచ్‌సీకి వచ్చేవారు. కొత్తగా నిర్మించిన యుపీహెచ్‌సీ ద్వారా రోగులకు, క్షతగాత్రులకు ఇబ్బందులు తప్పాయి. అప్పాయపల్లె, కొత్తపల్లె, రామచంద్రాపురం, చదిపిరాళ్ల, జంగంపల్లె తదితర గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్యం, ల్యాబ్ సేవలు అందుతున్నాయి.

రూ.2.20 కోట్లతో దుకాణ సముదాయం

మార్కెట్ యార్డు ప్రాంగణంలో రూ1. కోటితో, కడప రోడ్డు వైపు రూ. 1.20 కోట్లతో రెండు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. రెండు వైపుల షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించడంతో మార్కెట్ యార్డు అభివృద్ధి చెందింది. అలాగే ప్రజలకు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కలిగింది.

రూ.70 కోట్లతో మురుగు కాల్వలు



డిగ్రీ కళాశాల వద్ద నిర్మించిన డ్రైన్

పట్టణంలో దాదాపు రూ.70 కోట్లతో డ్రైనేజ్ నిర్మాణం చేపట్టారు. ప్రతి కాలనీలో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ నిర్మించారు. పెద్ద దర్గా సమీపంలో ఉన్న రఖ్నా కాలువ ఓపెన్‌గా ఉండటంతో చాలామంది వాహన చోదకులు ఈ కాలువలో పడిన సంఘటనలు కోకొల్లలు. అత్యాధునిక టెక్నాలజీతో డ్రైనేజ్ నిర్మాణం చేపట్టారు.

రూ.58 కోట్లతో మంచినీటి పైప్ లైన్ ఏర్పాటు

నగర పంచాయితీ పరిధిలో రూ.58 కోట్లతో మంచి నీటి పైప్ లైన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే 70శాతం పైగా పనులు పూర్తి అయ్యాయి. గతంలో ఎప్పుడో వేసిన పైప్ లైన్ పగిలి చాలా చోట్ల లీకేజీ అవుతుంది. దీనిని నివారించడానికి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి అందించాలన్న సంకల్పంతో అధికారులు పైప్‌లైన్ పనులు చేపట్టారు.

ఎన్నికల ప్రచారం ముమ్మరం



11వ డివిజన్ ఎంజే కుంటలో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్‌బాబు



48వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాసీమ బాబు



29వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : కడప అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. సోమవారం ఉదయం 29వ డివిజన్‌లోని బీకేఎం వీధి, రహమతుల్లా వీధి ప్రాంతాల్లో, సాయంత్రం 5వ డివిజన్‌లోని ఎస్టీ కాలనీ, రెడ్డి కాలనీ ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబును నమ్మి ఓటేస్తే ఇప్పుడు వస్తున్న ఏ పథకాలు అందవని హెచ్చరించారు. ప్రజలు రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి ప్రసాద్, మదన్‌మోహన్‌రెడ్డి, బండి ఉమ, రిజ్వాన్, ఇన్‌చార్జి డిష్ జిలాన్, పి.జయచంద్రారెడ్డి, సీహెచ్.వినోద్, బండి జకరయ్య, టీపీ వెంకట సుబ్బమ్మ, బి.మరియలు, సునీత, పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం– మేయర్

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్‌బాబు పేర్కొన్నారు. 11వ డివిజన్‌లోని మృత్యుంజయకుంటలో సోమవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, మౌలానా, మనోజ్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే వ్యాఖ్యలు – ఎమ్మెల్సీ

ఓటమి భయంతోనే ప్రతిపక్షనేత చంద్రబాబు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకొని విమర్శిస్తున్నారని ఎమ్మెల్సీ ఎంపీ.రామచంద్రారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు మాసీమబాబు పేర్కొన్నారు. సోస్థానిక 48వ డివిజన్ లోహియా నగర్‌లో మవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బంగారు నాగయ్య, మధువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

20వ డివిజన్‌లో..

కడప నగరంలోని 20వ డివిజన్‌లో కార్పొరేటర్ వై.మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీహెచ్‌బీ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని, తద్వారా జగనన్నను మరోసారి సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

26వ డివిజన్‌లో..

కడప నగరంలోని 26వ డివిజన్లోని మాసాపేట, స్కావెంజర్స్ కాలనీల్లో డివిజన్ ఇన్‌చార్జి త్యాగరాజు ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్, ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజద్ బాషాకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోటక్రిష్ణ, దాసరి శివప్రసాద్, శ్రీరాములు, రామక్రిష్ణ, బి.శివకేశవ, పత్తిరాజేశ్వరి, ఉమామహేశ్వరి, మల్లీశ్వరి పాల్గొన్నారు.

28వ డివిజన్‌లో..

స్థానిక 28వ డివిజన్‌లోని బుచ్చర్ వీధి, మేకలదొడ్డి ప్రాంతాల్లో కార్పొరేటర్ అరీఫుల్లా బాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీగా వైఎస్.అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని కోరారు. వెంకట సుజిత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అలరించిన నృత్యాభినయం



సీపీ బ్రౌన్ కేంద్రంలో నృత్య ప్రదర్శనల చేస్తున్న భారతీయ నృత్యసంస్థాన్ కళాకారులు

వైవీయూ : తిరుపతి నృత్యకారిణుల అభినయం ఆద్యంతం అలరించింది. అంతర్జాతీయ నృత్యదినోత్సవం సందర్భంగా సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సోమవారం సాయంత్రం తిరుపతి భారతీయ నృత్య సంస్థాన్‌కు చెందిన నర్తకీమణులు భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. వైవీయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ ఈ కార్యక్రమాన్ని ప్రాంభించగా భారతీయ నృత్య సంస్థాన్ దర్శకులు నటరాజ కృష్ణమూర్తి, అధ్యక్షులు ఆర్.ఎం.పి.శ్రీనాథ్ ప్రసాద్, ముంబైకి చెందిన కిశూపాల్, హుబ్లీకి చెందిన జ్యోతి గల్లరె, తిరుపతికి చెందిన హేమమాలినీ వాసు, ధర్మవరానికి చెందిన మంజులా కల్యాణ్ ఆధ్వర్యంలో అనంతపురం, గూడూరు, ధర్మవరం, తిరుపతి వాసులు నృత్య ప్రదర్శన నిర్వహించారు .అనంతరం నర్తకీమణులను జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తప్పెట రామప్రసాద రెడ్డి, డాక్టర్ బాలిరెడ్డి, గానుగపెంట హనుమంతరావు, డా.సులోచనాదేవి, డా. వీరారెడ్డి, కోడూరు సుమన, కామేశ్వరి, డా.వెల్లాల వేంకటేశ్వరాచారి, కందిమళ్ల రాజారెడ్డి, కొత్తపల్లె రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, దూరవిద్య డైరెక్టర్ ఆచార్య కె. కృష్ణారెడ్డి, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ ఆర్ట్స్ ఆచార్య తప్పెట రామప్రసాద్‌రెడ్డి, భారతీయ నృత్యసంస్థాన్ డైరెక్టర్ నటరాజ కృష్ణమూర్తిలు మాట్లాడారు. అనంతరం నృత్యప్రదర్శనలు ఇచ్చిన కళాకారులను వైవీయూ అధికారులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆచార్య జి. విజయభారతి, డా. కోట మృత్యుంజయరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైవీయూలో నృత్యదినోత్సవం

ప్రపంచ నృత్య దినోత్సవ వేడుకలు యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్ భారతీయ నాట్యకళా చారిత్రక నేపథ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి, ఆచార్య కె. కృష్ణారెడ్డి, ఆచార్య జి. విజయభారతి, డా. కోట మృత్యుంజయరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



నృత్యప్రదర్శనలు చేస్తున్న కళాకారులు

జగనన్నను మళ్లీ సీఎంను చేద్దాం



థెరిసా నగర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీరవీంద్రనాథరెడ్డి, రాష్ట్ర పరిశ్రమల సలహాదారుడు రాజోలు వీరారెడ్డి, డీసీసీబీ మాజీ ఛైర్మెన్ అనీల్ కుమార్‌రెడ్డి



తొల్లగంగనపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఏపీఎస్ ఆర్‌టీసీ ఛైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నరేష్ రామాంజులరెడ్డి

వల్లూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ, అందరి మంచిని కోరే జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర ఛైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని తొల్లగంగనపల్లె, కుముద్ బెన్ జోషి నగర్, థెరిసా నగర్, రామిరెడ్డి కొట్టాలు, కుమారునిపల్లె గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారు రాజోలు వీరారెడ్డి, డీసీసీబీ మాజీ ఛైర్మెన్ జి.అనీల్ కుమార్ రెడ్డితో కలిసి సోమవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలు వారికి అడుగడుగునా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింలా తిరిగి గత ఐదు సంవత్సరాల్లో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమం గురించి వివరించారు. వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, పార్టీ నేతలు చంద్ర మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, సుబ్బారెడ్డి, అయవారు రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పుత్తా శ్రీనివాసులురెడ్డి, శివ మణి, తిరుపాల్ రెడ్డి, బుజ్జాలు, రాజారెడ్డి,చంద్ర శేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, జయపాల్ రెడ్డి, కమాల్ బాషా, రాజు కుళాయప్ప, రాజన్న, నారాయరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, చంద్ర బాల స్వామి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

చింతకొమ్మదిన్నె : మండలంలోని ఇప్పెంట పంచాయతీ పరిధిలోగల రాజులతాతయ్యగారిపల్లి, బోడిదలపల్లి గ్రామాల్లో సీకే దిన్నె జెడ్పీటీసీ సభ్యుడు నరేష్ రామాంజులరెడ్డి వైఎస్సార్ సీపీ తరఫున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

వాహనాల తనిఖీ

సిద్దవటం : మండలంలోని కనుమలోపల్లె సమీపంలోని మందగిరి శనేశ్వరస్వామి ఆలయం వద్ద సోమవారం విస్తృతంగా వాహనాలు తనిఖీ చేసినట్లు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు తెలిపారు.

వినూత్న ఆలోచనలతో అడుగులు

వైవీయూ : వినూత్న ఆలోచనలతో అడుగులు వేస్తూ పోటీ ప్రపంచంలో ముందు వరుసలో నిలవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. ప్రఖ్యాత చిత్రకారుడు రవివర్మ జయంతి సందర్భంగా వైవీయూ ఫైన్‌ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో సోమవారం 'డిసెనియం వార్షిక ఆర్ట్ ఎగ్జిబిషన్–24'ను వీసీ ప్రారంభించారు. రవివర్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఎగ్జిబిషన్ కేటలాగ్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫైన్‌ఆర్ట్స్ విద్యార్థులు గీచిన చిత్రాలు ఆలోచింపచేసేలా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు జాతీయస్థాయిలో రాణిస్తూ విశ్వవిద్యాలయానికి కీర్తి ప్రతిష్టలు తెస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి మాట్లాడుతూ రవివర్మ చిత్రాలు సజీవంగా కనిపిస్తాయని, దేవతల రూపాలు ఈ సమాజంలోకి తీసుకువచ్చింది ఆయనేనని గుర్తు చేశారు. క్విజ్ పోటీల్లో వరుస విజేతలుగా నిలిచిన కావ్య, రెడ్డమ్మ బృందం, మురళీ, హుస్సేన్ బృందాలకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె.కష్ణారెడ్డి, డాక్టర్ కె.మృత్యుంజయరావు, తప్పెట రామప్రసాద్‌రెడ్డి, ఆచార్య విజయ రాఘవ ప్రసాద్, సి.హెచ్.వెంకటేష్, బి.చినరాయుడు, బి.ఈరప్ప, ఎం.వాసవి, ఎస్ చంటి, డాక్టర్ రెడ్డి శేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

